CLCI BIBLE INSTITUTE

Chrstianpet NIDUBROLU

# పాతనిబంధనలో ఉన్న క్రీస్తు

## CHRISTOLOGY OF THE OLD TESTAMENT




రెవ. డేవిడ్ కీని

Rev. David Koenig

# పాతనిబంధనలో ఉన్న క్రీస్తు

**(రెవ. డేవిడ్ కీని)**

# CHRISTOLOGY OF THE OLD TESTAMENT

**(Rev. David Koenig)**

## ఉపోద్ఘాతము (INTRODUCTION)

ఈ పాఠములో మనము క్రీస్తును గూర్చిన దృశ్యమును పాతనిబంధననుండి చూడబోవుచున్నాము. ప్రభువైన యేసుక్రీస్తు అవతారమునకు ముందే పాతనిబంధనలో క్రీస్తైయున్న మెస్సీయాను గూర్చి వివరముగా వ్రాయబడియున్నదని మనము ఒక్కోసారి మర్చిపోతాము. "లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచూ వాటిని పరిశోధించుచున్నారు. అవేనన్ను గూర్చి సాక్ష్యమిచ్చు చున్నవి. " యోహాను 6:39. యేసు ఈ మాటలు పలికినప్పుడు క్రొత్తనిబంధన వ్రాతలు ఇంకా వ్రాయబడలేదు. పై వాక్యభాగములో ప్రభువు పాతనిబంధనలో తనను గూర్చి చెప్పుచున్నాడు. ఎమ్మాయి మార్గములో ఇద్దరు శిష్యులతో పునరుత్థానుడైన యేసు పలికిన మాటలు చదవండి. "అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలను నమ్మని మందమతులారా, క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యముకాదా అని వారితో చెప్పి, మోషేయు సమస్త ప్రవక్తలు మొదలుకొని లేఖనములన్నిటిలో తనను గూర్చిన వచన భావములను వారికి తెలిపెను." లూకా 24:25-27. పాతనిబంధనలోని మొదటి ఐదు గ్రంథాలను పరిశుద్ధాత్మదేవుడు మోషేను ప్రేరేపించి వ్రాయించాడు. అది మొదలుకొని మోషే తదితర ప్రవక్తలు పాతనిబంధనలోని తమతమ గ్రంథాలన్నిటిలో క్రీస్తును గూర్చి వివరముగా వ్రాసినారు.

పరిశుద్ధగ్రంథమునకు యేసే ఆదియూ మరియు అంతమునైయున్నాడు. ఆదికాండము 3:15 లోనున్న మొదటి సువార్త వాగ్దానము మొదలుకొని మలాకీ 3:1లో ఉన్న చివరి సువార్త వాగ్దానములను గూర్చి ఆలోచించండి. పరిశుద్ధ గ్రంథములోని మొదటి

*Angel of the Lord Visits Hagar in the Wilderness*



పుస్తకము వరకు దేవుడు ప్రభువును అభిషిక్తుడైన మెస్సీయాగా మనకు అందించినాడు.

ఈ పాఠ్యాంశము పాతనిబంధన చరిత్రలోని ఏడు కాలములనుండి తీసుకొనబడినది. అవేవనగా 1.) పితరుల కాలము, 2.) మోషే మరియు యెహోషువా కాలము, 3.) న్యాయాధిపతుల కాలము, 4.) ఏకరాజ్య కాలము, 5.) విభాగింపబడిన రాజ్య కాలము, 6.) చెర కాలము మరియు 7.) చెరనుండి తిరిగి వచ్చిన కాలము. మనము ఈ ఏడు కాలముల చరిత్రను పరిశీలించినట్లయిన మెస్సీయాను గూర్చి ఐదు తరగతులై విషయములను గ్రహించగలము. అవేవనగా 1) ఇంకా అవతరించని యేసు, ప్రభువు దూతగా మరియు అనేక రీతులుగా కనిపించుట, 2) ప్రవచనములలో కనిపించుట, 3.) ప్రతిరూపములలో, 4) మోషే ధర్మ శాస్త్రములో కనిపించుట మరియు 5) కావ్య భాగముల ద్వారా కనిపించుట. అయితే ఈ పాఠములో పాతనిబంధనలోని క్రీస్తును గూర్చి మనము సంపూర్ణముగా ధ్యానించులేదు. కాని ఆయన నిత్యదేవుడని, పరిశుద్ధ గ్రంధము రక్షణాధారమైన యేసు కధయని మనము నేర్చుకొనుటకు ఈ చిన్న పాఠము మనకు సరిపోతుంది.

## 1. పితరుల కాలము (The Period of the Patriarchs):

ఈ కాలము ప్రపంచ సృష్టి మొదలుకొని యాకోబు కుటుంబము ఐగుప్తుపోవు వరకు జరిగిన చరిత్రను మనకు వివరించుచున్నది.

*ప్రభువు దూతగా మెస్సీయా ప్రత్యక్షతలు.*

- ఆది.కా 16:7-14 ఇష్మాయేలు జననమునకు ముందు ఆయన హాగరునకు ప్రత్యక్షమగుట
- ఆది.కా 18:1-2, 9-22 మమ్రేలోని సింధూరవృక్షము దగ్గర ఆయన మరిఇద్దరు దేవదూతలతో అబ్రహామునుకు ప్రత్యక్షమగుట
- ఆది.కా 21:17-20 అరణ్యములో హాగరు దు:ఖించుచుండగా ఆయన ప్రత్యక్షమగుట
- ఆది.కా 22:11-18 మోరియా పర్వతముపై ఆబ్రహామునకు ఆయన ప్రత్యక్షమగుట
- ఆది.కా 24:7 అబ్రహాము దాసునికి ముందుగా ఆయన ప్రభువుదూతగా వెళ్ళుటను గూర్చి వ్రాయబడినది.
- ఆది.కా 31:11-13 యాకొబు స్వప్నములో మేకల మందలను గూర్చి ప్రభువుదూతగా ఆయన ప్రత్యక్షమగుట
- ఆది.కా 32:24-30 యాకోబుతో ఆయన పోరాడుట
- ఆది.కా 48:16 యోసేపు కుమారులను యాకోబు ఆశీర్వదించు సమయములో ఆయన ప్రస్తావన వచ్చుట






*ప్రవచనాలలో ప్రత్యక్షమగుట:*

-ఆది.కా 3:15 ఇది స్త్రీ సంతానముగా జన్మింతునని ఇవ్వబడిన మొదటి వాగ్దానము. ఆదాము వారసులందరి పాపములను పరిహరించుటకు రాబోవు యేసే ఆ స్త్రీ సంతానమని ఆ ప్రవచనము యొక్క అర్ధము.

-ఆది.కా 49:8-12 ఆదికాండము చివరి భాగములో ప్రపంచమును పరిపాలించు యూదా వారసునిగా వాగ్దానము చేయబడినాడు. షిలోహుగా శాంతిని స్థాపింపంచువానిగా వాగ్దానము చేయబడినాడు.

-ఆది.కా 12:1-3, 15:5-6, 17:4-5, 22:1-2, 28:14, 32:12 మొదలగు వాక్యభాగములలో అబ్రహామము సంతానముగా వాగ్దానము చేయబడినాడు. ఆయన భూమి యొక్క సకల జనులు ఆశీర్వదించబడుదురని మరల మరల వాగ్దానము చేయబడినాడు.

*ప్రతిరూపములలో:* ఈ భాగములో మెస్సీయా ఎలా ఉండబోతున్నాడు మరియు ఆయన ఏమిచేయబోతున్నాడో వివరిస్తుంది.

-ఆది.కా 14:17-20 షాలెము (శాంతి) రాజు మరియు మహోన్నతుడైన దేవుని యాజకుడైన మెల్కీసెదకు (నీతి రాజు)ను గూర్చి ఈ భాగము వివరించుచున్నది.

## 2. మోషే మరియు యెహోషువా కాలము *(The Period of Moses and Joshua )*:

*ఈ కాలములో ఆయన ప్రత్యక్షతలు:*

- నిర్గ.కా 3:2-17 మండుచున్న పొదలో మోషేకు ప్రత్యక్షమగుట
-నిర్గ.కా 14:19 అగ్ని స్థంభములోను మరియు మేఘ స్థంభములోను ఆయన ప్రత్యక్షమగుట
-నిర్గ.కా 23:20-21 ఆయన ప్రజలకు ముందుగా వెళ్ళుదునని వాగ్దానము చేయుట
-నిర్గ.కా 32:34 ప్రజలకు ముందుగా "నాదూత" వెళ్ళునని వాగ్దానము
-నిర్గ.కా 33:2 కనానీయులను బయటకు వెళ్ళగొట్టుదునని వాగ్దానము
-సంఖ్యా కా 20:16 కాదేషువద్ద మోషే ఆయననుగూర్చి తెలియజేయుట
-సంఖ్యా కా 22:22 ఇశ్రాయేలీయులను బిలాము శపించుటకు పూనుకొనినప్పుడు అతనిని అడ్డగించిన సందర్భంలో.
-యెహోషువా 5:13-15 ఈ భాగముల యెహోవా సైన్యాధిపతిగా ప్రత్యక్షమగుట
-యెహోషువా 2:1-5 బోకీముయొద్ద ఆయన ఇశ్రాయేలీయులందరికి ప్రత్యక్షమగుట

*Moses and the burning bush*



*"...As commander of the army of the LORD I have now come." Josh 5:13-15*



*ప్రతిరూపములలో:*

-ద్వితి.కా 18:15-18 మోషే ప్రవక్తలాంటి ప్రవక్తగా రాబోవునని వాగ్దానము

-సంఖ్యా.కా 21:9 ఇక్కడ ఎత్తబడిన ఇత్తడి సర్పము, యోహాను3:14-15 శిలువపై ఎత్తబడిన యేసునకు పోలికగా ఉండుట

-లేఖనములను పరిశీలించినట్లయిన యోహాను 3:14-15 బట్టి ఇత్తడి సర్పము ఖచ్చితముగా క్రీస్తును పోలియున్నది. ఇంకా ఇతర భాగములను పరిశీలించినట్లయిన దేవుని ప్రజలను కానానునకు నడిపించిన యెహోషువా కూడా క్రీస్తును పోలియున్నాడు. మరియు హెబ్రి భాషలో యెహోషువా అను పదము గ్రీకు భాషలో యేసు అను పదము ఒక్కటిగా ఉన్నది. ఈ రెండు పేర్లకు ఉన్న అర్ధము యెహోవా రక్షించును. స్వయముగా బలికి సిద్ధబడిన ఇస్సాకు కూడా యేసును పోలియుండుట గమనార్హము.

*ధర్మశాస్త్రములో:* మోషే ద్వారా ధర్మశాస్త్రమును దేవుడు తన ప్రజలకు అనుగ్రహించినాడు. ఈ ధర్మశాస్త్రములో క్రీస్తు మరల మరల ప్రస్తావించబడుట మనము గమనించగలము. దీనిని బట్టి ధర్మశాస్త్రము అనునది ఆయన యొక్క పనిగాను మరియు ఆయన యొక్క ఛాయగాను ఉన్నది.

-హెబ్రీ10:1 రాబోవుదానిని తెలియజేయునది ఛాయగా ఉన్నది. ఆ పదార్థము క్రీస్తునకు సంబంధించినది.కొలస్సీ2:17

-పస్కా - నిర్గ.కా 12:1-14, లేవి.కా 23:4-8 బలులన్నియూ ఆ నిజమైన బలిని సూచించుచున్నది.

-ప్రాయశ్చిత్తార్థమైన దినము - లేవి.కా 16:5-19, 23:26-32

-సబ్బాతు దినము - నిర్గ.కా 20:8-11 (మత్తయి 11:11-28)

-సునాదదినము - లేవి.కా 25:8-55

-సమీప బంధువుగా (విడిపించు వ్యక్తి) - ద్వితీ.కా 25:5-10

## 3. న్యాయాధిపతుల కాలము *(In the Period of Judges)*:

*ఈ కాలములో ఆయన ప్రత్యక్షతలు:*

- న్యాయా 5:23 దెబోరా తన పాటలో ఆయనను గూర్చి ప్రస్తావించుట

-న్యాయా 6:11-24 గిద్యోను యొద్దకు వచ్చుట

-న్యాయా 13:3-23 మనోహ ఆయన భార్య యొద్దకు వచ్చుట



## 4. ఏక రాజ్యకాలము (In the Period of United Kingdom):

*ఈ కాలములో ఆయన ప్రత్యక్షతలు:*

- కీర్త 34:7 దావీదు కీర్తనలో తనను తాను వెర్రివానిగా చెప్పుట
-కీర్త 35:5 దావీదు ఈ కీర్తనలో సంహారదూతను ప్రస్తావించుట
-1 సమూయేలు 29:9 ఆకీషు రాజు దావీదును ఆయనతో పోల్చుట
-2 సమూయేలు 14:17 జ్ఞానము కలిగిన తెకోవా స్త్రీ ఆయనను ప్రస్తావించుట
-2 సమూయేలు 19:27 పాత సామెత ద్వారా
-2 సమూయేలు 24:16-17 దావీదు ఇశ్రాయేలీయులను లెక్కించిన తరువాత
-1 దిన వృ 21:12 దావీదు ఇశ్రాయేలీయులను లెక్కించిన తరువాత
-ప్రసంగి 5:6 ఆయనకు ఒట్టు పెట్టిన విషయములో

Psalm 34:7 - The angel of the Lord encamps around those who fear him,



2 Samuel 7:12-14. "And when thy days shall be fulfilled, and thou shalt sleep with thy fathers, I will raise up thy seed after thee



*ప్రవచనముల ద్వారా:*

- 2 సమూయేలు 7:12-16 దావీదు వారసునిగా మరియు ఆయన యొక్క పని

*ప్రతిరూపములలో:*

- కీర్త 72 గొప్ప రాజైన సొలోమోనుకు ప్రతిరూపముగా ఉండుట

*కావ్యభాగములలో:*

- యోబు 19:25-27 విమోచకుడు - బహుశా ఇది అబ్రహామునాటి కాలములోనిది కావచ్చు. అయితే ఇది ఏక రాజ్య కాలము వరకు ఇది వ్రాయబడలేదు.
-కీర్త 2:6 రాజుగా పోల్చబడుట
-కీర్త 2:7 నా కుమారుడు హెబ్రీ 1:5
-కీర్త 8:4-5 ఆయన అవతారము హెబ్రీ 2:9

-కీర్త 22:1, 7-8, 16-18,22 ఆయన వేదన
-కీర్త 35:19 యోహాను 15:25
-కీర్త 41:9 యోహాను 13:18
-కీర్త 45:6-7 హెబ్రీ 1:8-9
-కీర్త 69:9 మట్టల ఆదివారము యోహాను 2:17
-కీర్త 69:21 మంచి శుక్రవారము మత్తయి 27:34
-కీర్త 69:25 యెరూషలేము మరియు యూదాను గూర్చి మత్తయి 23:38, అపో.కా 1:20
-కీర్త 72:8-11 ఆయన రాజ్యము, వచనము 17 ఆయన నామము
-కీర్త 110:1 ఆయన ఆరోహణము మత్తయి 22:44
-కీర్త 110:4 హెబ్రీ 5:6,10
-కీర్త 118:22 మత్తయి 21:43

## 5. విభజింపబడిన రాజ్యకాలము *(In the Period of Divided Kingdom)*:

*ఈ కాలములో ఆయన ప్రత్యక్షతలు:*

-1 రాజులు 19:5-6 అరణ్యములో ఏలియాకు ప్రత్యక్షమగుట
-2 రాజులు 1:3-4 ఏలియాను అహజ్యా దూతలతో పంపుటను గూర్చి మాట్లాడుటకు ఏలీయాక ప్రత్యక్షమగుట
-హోషేయ 12:4-5 ఆయన యాకోబుతో పోరాడినదానిని గూర్చి ఇక్కడ వివరించుట
-2 రాజులు 19:35 ఆయన 1,85,000 వేలమంది అష్షూరీయులను సంహరించిన సందర్భములో ప్రత్యక్షమగుట
-2 దిన వృ 32:21 ఆయన 1,85,000 వేలమంది అష్షూరీయులను సంహరించిన సందర్భములో ప్రత్యక్షమగుట
-యెషయా 37:36 ఆయన 1,85,000 వేలమంది అష్షూరీయులను సంహరించిన సందర్భములో ప్రత్యక్షమగుట
-యెషయా 63:9 ఆయనను స్థంభముగా ప్రస్తావించుట.

ELIJAH GIVEN DIRECTION BY THE ANGEL OF THE LORD



*పవచనముల ద్వారా:* యెషయా గ్రంథమును యెషయా సువార్త అని పరిగణించుదురు ఎందుకనగా యెషయా గ్రంథమంతా మెస్సీయాను గూర్చిన విషయములు ఎక్కువగా వ్రాయబడియున్నవి.

- యెషయా 2:3-4 వచ్చి.... న్యాయమును జరిగించుట, ఆయన రాజ్యము
-యెషయా 4:2-6 చిగురు, ఆయన పరిపాలన
-యెషయా 7:14 కన్యక గర్భవతి అగుట
-యెషయా 9:6 మెస్సీయా, 7వ వచనము ఆయన పరిపాలన
-యెషయా 11:1 యెష్షయి మొద్దునుండి అంకురము
-యెషయా 11:2-3 మెస్సీయా, 3-9 మెస్సీయా పరిపాలన, 10 మెస్సీయా, 11-12 ఆయన పరిపాలన
-యెషయా 22:22 దావీదు తాళపు చెవి
-యెషయా 27:6 ఆయన పరిపాలన
-యెషయా 28:16 మెస్సీయా
-యెషయా 35:8-10 ఆయన పరిపాలన
-యెషయా 40:3-5 ఆయన పరిపాలన, 10-11 మెస్సీయా
-యెషయా 42:1-4 మెస్సీయా మరియు ఆయన పరిపాలన, 6-7 మెస్సీయా మరియు ఆయన పరిపాలన
-యెషయా 49:6 వెలుగు, 22 -23 ఆయన పరిపాలన
-యెషయా 52:9 నుండి అధ్యాయం 53 వరకు క్రీస్తు శ్రమను గూర్చి
-యెషయా 55:5 ఆయన పరిపాలన
-యెషయా 55:60 ఆయన పరిపాలన
-యెషయా 61:1-9 మెస్సీయా మరియు ఆయన పరిపాలన

## 6. చెరకాలము *(In the Period of Exile)*:

*ఈ కాలములో ఆయన ప్రత్యక్షతలు:* -

-దానియేలు 3:25,28 ముగ్గురు మనుష్యులను రక్షించిన సందర్భములో
-దానియేలు 6:22 దానియేలును రక్షించిన సందర్భములో




*"Look! I see four men walking around in the fire, unbound and unharmed, and the fourth looks like a son of the gods.*



*ప్రవచనములలో:*

-దానియేలు 9:24,27 మెస్సీయా మరియు ఆయన పని

*ప్రతిరూపములుగా:*

-యెహెజ్కేలు34:23-24 రాజుతో దావీదును పోల్చుట

## 7. చెరనుండి విడుదలైన కాలము: *(In the Period of Return)*

*ఈ కాలములో ఆయన ప్రత్యక్షతలు:*

-జెకర్యా 1:11 గొంజి చెట్ల మధ్య ప్రవక్తకు దర్శనములో ప్రత్యక్షమగుట

-జెకర్యా 3:1-10 దర్శనములో యెహోషువా మరియు సాతాను వాదములో ప్రత్యక్షము 4:1లో కూడా చూడుము

-జెకర్యా 12:8 తన ప్రజలు తనతో ఉంటే వారికి విజయము ఘనతను ఇచ్చు వాగ్దానము.

-మలాకీ 3:1 తన రాకడను గూర్చిన నిబంధన వాగ్దానము

*ప్రవచనములలో:* ఈ జెకర్యా గ్రంథములో మెస్సియ్యాను గూర్చి మరియు ఆయన పరిపాలన గురించి వివరముగా వ్రాయబడినది.

-జెకర్యా 2:9-12 మెస్సీయా మరియు ఆయన పరిపాలన

-జెకర్యా 3:8-9 మెస్సీయా మరియు ఆయన సిలువ వేదన

-జెకర్యా 6:11-15 మెస్సీయా మరియు ఆయన పరిపాలన

-జెకర్యా 8:7, 23 ఆయన పరిపాలన

-జెకర్యా 9:9-10 మెస్సీయా మరియు ఆయన పరిపాలన

-జెకర్యా 11:12-13 ఆయన సిలువ వేదన

-జెకర్యా 12:10 ఆయన పరిపాలన యోహాను 9:34

-జెకర్యా 13:1 ఆయన పరిపాలన, వచనము 7 ఆయన సిలువ వేదన మత్తయి 26:31

-జెకర్యా 14:9 ఆయన పరిపాలన



"Behold, your king comes to you,"

*ప్రతిరూపములుగా:*

-జెకర్యా 6:11 యెహోషువా యేసుకు ప్రతిరూపముగా ఉన్నాడు.

## *ముగింపు:(Conclusion)*

ఈ పాఠములో పాతనిబంధనలో ఉన్న క్రీస్తును గురించి క్లుప్తముగా మాత్రమే ధ్యానించము. ఇది పూర్తి పాఠముకాదు. ఈ పాఠమును మనము ధ్యానించుచుండగా యేసే పాతనిబంధనలోని మెస్సీయా అని గ్రహించగలము. (మెస్సీయా అనగా హెబ్రి భాషలో క్రీస్తు అని అర్ధము మరియు గ్రీకు భాషలో అభిషిక్తుడు అని అర్ధము.) సృష్టి ప్రారంభమునకు ముందే అనగా నిత్యత్వము లోనే మనిషియొక్క రక్షణ ప్రణాళికను త్రియేక దేవుడు నిర్ణయించినాడు. పాతనిబంధన అంతటిలో దీనిని గురించి మరింత లోతుగా మనకు వివరింపబడినది. అయితే క్రొత్తనిబంధనలో ఇది నేరవేర్చబడుట మరియు ఆయన పరిపాలన లోకములోనికి విస్తరింపబడుట మనము చూడగలము. పరిశుద్ధగ్రంథములో ఉన్న ప్రతి పుస్తకము కూడా ఒకదానితో ఒకటి సంబంధము కలిగియుండి రక్షణనుగూర్చి పూర్తి సత్యాలను మరియు వాటి నెరవేర్పునుగురించి మనకు వివరించుచున్నవి. పరిశుద్ధ గ్రంథము లోని పుస్తకములన్నియు ఒక పుస్తకములో ఉన్న సత్యాలును ఇంకొక పుస్తకము బలపరచుచున్నది. పైన వివరించబడిన వాక్య భాగాలలను పరిశీలించిన యేసు ప్రవక్తగాను, యాజకునిగాను మరియ రాజుగాను పాతనిబంధనలోను మరియు క్రొత్తనిబంధనలో ను కనిపించగలడు. ఆయనే మొదటివాడు, కడపటివాడు మరియు మనకు సమస్తమును ఆయనై యున్నాడు. ఆయన గురించిన సంపూర్ణ సాక్ష్యమిచ్చిన లేఖనములను మనము ధ్యానించాము. ఈ పాఠము ఆయనకు మహిమను మనకు ధన్యతను అనుగ్రహించుగాక. ఆయనకే సంపూర్ణ మహిమ కలుగునుగాక, ఆమేన్.

